# NANOS

## Patient Brochure

# Microvascular Cranial Nerve Palsy

*Copyright © 2016. North American Neuro-Ophthalmology Society. All rights reserved. These brochures are produced and made available "as is" without warranty and for informational and educational purposes only and do not constitute, and should not be used as a substitute for, medical advice, diagnosis, or treatment. Patients and other members of the general public should always seek the advice of a physician or other qualified healthcare professional regarding personal health or medical conditions.*

# సూక్ష్మ కపాల నాడి పక్షవాతం

# (మైక్రోవాస్క్యులర్ కార్నియల్ నెర్వ్ పాల్సి)

మీ వైద్యుడు మీకు సూక్ష్మ కపాల నాడి పక్షవాతం ఉందని అనుకుంటున్నారు. పూర్వ జనాభాలో తీవ్రమైన ద్వంద్వ దృష్టి ఉండుటకు ఇది ఒక ప్రధాన కారణం. ఇది తరచుగా షుగరు మరియు అధిక రక్తపోటు ఉన్న వారిలో అధికంగా కనిపిస్తుంది. దీనిని డయాబెటిస్ పాల్సిలుగా సూచిస్తారు. ఈ వ్యాధి సోకిన వారు కోలుకుంటారు. కాని దీనితోపాటు ద్వంద్వ దృష్టిని కూడా పరిష్కరించుకోవాలి.

**అనాటమి:**

మన కళ్ళు 6 అదనపు నేత్ర కండరములచేత కదిలించబడతాయి.

వీటిలో 4 కళ్ళను త్రిప్పు కండరములు (సుపీరియర్, ఇంఫీరియర్, మీడియల్ మరియు లేటరల్). ఇవి కంటి యొక్క ముందు భాగానికి అతికించబది ఉంటాయి (సరిగ్గ ఐరిస్ వెనుకాల, రంగుగా ఉన్నచోట). 2 కండరములు(సుపీరియర్ మరియు ఇంఫీరియర్ ఆబ్లిక్యు) కంటి వెనుకకు ఉంటాయి. ఈ రెండు కండరములు కళ్ళను పైకి, క్రిందకు కదిలించుటకు మరియు కళ్ళను మేలితిప్పుటకు బాధ్యత వహిస్తాయి. ఈ 6 కండరములు 3 కపాల నాడుల(3వ ఆకులోమోటారు, 4వ టొక్లియర్ మరియు 6వ అబ్డుసెన్స్) నుండి సంకేతాలను

అందుకుంటాయి. ఈ నరాలు మెదడు యొక్క కాండంలోఅ ఉద్భవించి మరియు కంటి వెనుక పుర్రె ఎముక పగులు ద్వారా కంటి దిమ్మలోనికి ప్రవేశిస్తుంది.

ఈ కపాల నాడులకు రక్తం బ్రైన్ స్టెమ్ యొక్క బేసిలార్ ఆర్టరీ శాఖల ద్వార మరియు మెదడు నుండి విడిపోయిన అంతర్గత మరియు బాహ్య గళ ధమని శాఖల ద్వారా సరఫరా అవుతుంది. 6వ నరం, లేటరల్ రెక్టస్ కండరమును ముక్కు నుండి దూరంగా సదుపుటకు ప్రేరేపిస్తుంది. 4వ నరం కనుగుడ్లు పైకి క్రిందకు త్రిప్పుటకు ఉపయోగ పడే కందరంలోనికి వెళుతుంది. 3 వ నరం వాటి శాఖలను కళ్ళను ముక్కు దగ్గరకు మరియు పైకి క్రిందకు కదుపుటకు ఉపయోగపడే కండరానికి పంపిస్తుంది. ఈ 3వ నరం కనుపాపకు మరియు కనురెప్పలకు సంకేతాలను కూడా పంపుతుంది.

**ఫిజియాలజి:**

కపాల నాడులలో ఏపైనా ఒక దానికి రక్త సరఫరాలో ఆటంకం ఏర్పడితే అవి పనిచేయవు. 6వ నరానికి సంకేతాలలో ఆటంకం ఉంటే, ప్రభావిత కన్ను కదపడం కుదరదు. ప్రభావిత కంటివైపు చూస్తున్నప్పుడు ప్రక్కప్రక్కన ద్వంద్వ దృష్టి ఉందా అని గమనించవలెను. 4వ నరం ప్రభవితమైతే ద్వంద్వ దృష్టి నిలువుగా ఉంటుందని గమనించాలి. ఒకవేళ ప్రభావిత నరాలకి ఎదురుగా చూస్తున్నప్పుడు ఆ పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. ఈ పరిస్థితిని తొందరగా పోగొట్టుకొనుటకు లేదా తగ్గించుకొనుటకు తలను ప్రభావిత కంటివైపుకి అవతలి వైపుకు తలను వంచాలి. ఒకవేళ 3వ నరం కనుక ప్రభావితమైతే కళ్ళను పైకి, క్రిందకు మరియు ముక్కు వైపుకి

కదపడం పరిమిత స్థాయిలో ఉంటుంది. వ్యాధిగ్రస్థులు నిలువు మరియు ప్రక్కప్రక్క ద్వంద్వ దృష్టి గురించి అవగాహనతో ఉన్నప్పటికి, కనురెప్ప శుష్కించుట వలన ద్వంద్వ దృష్టి ఉండకుండుట మరియు రెండవ చిత్రాన్ని కనపడకుండుట జరుగును.

ఒకవేళ సూక్ష్మ లోపం కనుక ఉంటే రక్తస్రావానికి గల సరైన కారణం మనకు తెలియదు. ఇది అధిక రక్తపోటుకు లేదా ధమనులు ధృఢంగా తయారవుటకు కారణం అయిన చిన్న ధమనులు ప్రతిష్టభించుట వలన కావచ్చు. చిన్న వయస్సుగల వ్యాధి గ్రస్థులకు అప్పుడప్పుడు ఇది మైగ్రేన్ వల్ల కావచ్చు. మాములుగా ప్రభావిత నాళాలు మెదడు కాండం మరియు కంటి లోపల గల కండరాల మధ్య నరాలను సరఫరా చేస్తుంది. ఈ ప్రభావిత నాళాల కారణంగా, తరచుగా మెదడుకు రక్త సరఫరా తగ్గడం జరుగుతుంది. దీని వలన కంటి చుట్టూ నొప్పి కలుగుతుంది. నరాలు పూర్తిగా గాయపడనప్పటికీ, కోలుకోవటానికి 6 నుండి 12 వారాలు పడుతుంది.

**లక్షణాలు:**

ఒక కపాల నాడి పనిచేయకపోవటంతో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ కండరాలు బలహీనపడతాయి. ఒకవేళ రెండు కళ్ళు కలిసి కదలకపోతే వ్యాధిగ్రస్థుడు అస్పష్టంగా లేదా ద్వంద్వ దృష్టి పొందవచ్చు. ఒకవేళ 6వ నరం ప్రభావితమైతే ప్రక్క ప్రక్క ద్వంద్వ దృష్టి ఉంటుంది. ఒకవేళ 3వ లేదా 4వ నరం ప్రభావితమైతే చాలావరకు సాధారణంగా నిలువు ద్వంద్వ దృష్టి ఏర్పడుతుంది. మెదడును కప్పే దానికి రక్త సరఫరా తగ్గితే కంటిలోపల లేదా కంటి చుట్టూ నొప్పి

ఏర్పడుతుంది. ఇది సాధారణంగా ద్వంద్వ దృష్టి ఏర్పడటానికి ముందు జరుగుతుంది. కొన్ని రోజుల తరువాత ఈ నొప్పి పోతుంది.

**గుర్తులు:**

సాధారణంగా సూక్ష్మ కపాల నాడి పక్షవాతానికి గుర్తు కళ్ళ కదలికలలో సమస్య ఏర్పడటం. ఒకవేళ తీవ్రంగా ప్రభావితమైతే, కంటిని ఒకవైపు లేదా కొన్ని దిక్కులలో కదపడం కష్టమవుతుంది. అసంపూర్తిగా ప్రభావితమైతే కనుక కళ్ళ కదలికలు నెమ్మదిగా మాత్రమే ఉంటాయి. 3వ నరానికి ప్రమేయం ఉంటే కనుక కనుపాప సుష్కించుట జరుగును. ఒకవేళ 3వ నరం కనుపాపకు సరఫరా చేయుటలో ప్రమేయం ఉంటే, చాలా సందర్భాలలో వ్యాధిగ్రస్థులు మాములు కనుపాపను కలిగి ఉంటారు.

దాదాపు 20% మంది వ్యాధిగ్రస్థులకు కొద్దిగా కనుపాప పరిమాణం పెరుగుతుంది. ఈ పరిమాణం పెరిగిన వ్యాధిగ్రస్థులు ఈ వ్యాధి తప్ప మరేమీ లేదు అని నిర్ధారించుకోవాలి.

**రోగ నిర్ధారణ:**

ఈ వ్యాధి నిర్ధారణ ముఖ్య కారణం వ్యాధి నమూన ఉందా లేదా తొందరగా పోతుందా. కపాల నాడీ పక్షవాతానికి రెండు కారణాలు ఉండవచ్చు. అవి ఒకటి కంటే ఎక్కువ గల సూక్ష్మ నాడీ

పక్షవాతం లేదా వేరే నాడీ సంబంధిత లోపం ఉండటం. 3 నెలల్లో కనుక ఈ వ్యాధి తగ్గకపోతే అదనపు చికిత్సలు చెయించుకోవాలి. ప్రతి వ్యాధిగ్రస్థుడు తప్పనిసరిగా వారికి అధిక రక్తపోటు మరియు షుగరు వ్యాధి ఉందో లేదో పరీక్ష చేయించుకోవాలి. కపాల నాడీ పక్షవాతానికి వేరే కారణాలు ఉండవచ్చు, వాటిని సిటి లేదా ఎం.ఆర్.ఐ స్కానింగ్ లేదా ఆంజియోగ్రాము చేయించుకోవడం అవసరం. వేరే పరీక్షలు చెయించాల్సిన అవసరం ఉందో లేదో మీ లక్షణాలను బట్టి ఉంటుంది.

**చికిత్స:**

సూక్ష్మ కపాల నాడీ పక్షవాతం నుండి వేగవంతంగా సహజంగా కోలుకోవడానికి తెలిసిన మార్గం లేదు. నొప్పి ఏమైనా ఉంటే ఇబుప్రొఫెన్ వంటి యాంటీ ఇంఫ్లామేటరి డ్రగ్స్ ఉపయోగపడుతుంది. అధిక రక్తపోటు మరియు షుగరు వ్యాధి ఉంటే కనుక వాటిని అదుపులో ఉంచుకోవాలి. ద్వంద్వ దృష్టిని కంటికి పాచ్ వెయటం ద్వారా చికిత్స చేస్తారు. ఇది ఇంకో కంటికి కూడా ధరించవచ్చు. ఇది పాచ్ కింద ఉన్న కంటిని బాధించదు, వేగంగా కోలుకోవడానికి ఉపయోగపడుతుంది మరియు వాడే కంటికి అలసట రాదు. తొందరగా కోలుకోవటానికి తగిన వ్యాయామాలు లేవు. బొటులినం టాక్సిన్ ఇంజక్షన్లు కంటిని నిఠారుగా ఉంచుటకు ఉపయోగపడుతుంది. మామూలుగా ఈ వ్యాధి తక్కువ సమయంలోనే నయం అయిపోతుంది, కొన్ని సందర్భాలలో తప్ప.

**ఫాలోఅప్:**

సూక్ష్మ కపాల నాడీ పక్షవాతం తగ్గడం అవసరం. వ్యాధిగ్రస్థులు ఏవైన కొత్త లక్షణాలు కనపడినా లేదా ద్వంద్వ దృష్టి తగ్గకపోయినా వైద్యుడికి నివేదించటం ముఖ్యం. ఒకవేళ పూర్వపు చికిత్స వికటించి కొత్త లక్షణాలు కనపడితే మాత్రం అదనపు పరీక్షలు చేసి అధ్యయనం చెయటం అవసరం.

తరచుగా అదుగు ప్రశ్నలు:

దీని అర్థం ఈ బలహీనత వలన నాకు స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉందా?

సూక్ష్మ ఆటంకాలు వివిధ కారణాల వల్ల కావచ్చు. అందువల్ల సూక్ష్మ కపాల నాడీ పక్షవాతం వ్యాధిగ్రస్థులకు స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉండదు. ఇంకోవైపు కొన్ని రకాల ప్రమాద కారకాలు ఈ సూక్ష్మ పక్షవాతం ఎక్కువ అయ్యి స్ట్రోక్ కి దారి తీసే అవకాశాలు ఉన్నాయి. మీ వైద్యుడు తప్పని సరిగా అధిక రక్తపోటు, షుగరు వ్యాధి నియంత్రణలో ఉండేటట్టు చూసుకోవాలి.

ద్వంద్వ దృష్టి గురించి నేను ఏమి చేయగలను?

ఈ ద్వంద్వ దృష్టి కొన్ని వారాలు లేదా కొన్ని నెలల్లో తగ్గిపోవాలి. చాల సులభమైన మార్గ కంటికి ఒక పాచ్ ధరించటం. ప్రత్యామ్నాయంగా కళ్ళద్దాల లెన్స్ కి సెల్లోపెన్ టేప్ వేసి పెట్టుకోవడం.

నాకున్న ద్వంద్వ దృష్టి తగ్గకపోతే నేను ఏమి చెయాలి?

మీకు ద్వంద్వ దృష్టి నిర్ణీత కాలంలో తగ్గకపోతే వైద్యునితో పరీక్షలు చేయించుకుని వేరే కారణాలు లేవని నిర్ధారించుకోవాలి. ఇంకా ఈ దృష్టి ఉంటే కనుక, కళ్ళద్దాల ధరించటం ద్వార లేదా చిన్న కంటి కండరాల ఆపరేషన్ ద్వార సరిచేయవచ్చు.

నాకు నొప్పి ఎప్పుడు తగ్గుతుంది?

ఈ వ్యాధి వల్ల వచ్చే నొప్పి కొన్ని రోజుల తరువాత తగ్గిపోతుంది. ఇబుప్రొఫెన్ లాంటి యాంటి ఇంఫ్లామేటరి మందులు వాడటం ద్వారా ఈ నొప్పిని తొందరగా తగ్గించవచ్చు. ఇంకా నొప్పి ఉంటే కనుక మీ వైద్యునికి తెలియచేయవలెను.